# కాటికాపరి

-యస్. విశిత్ కుమార్

మధ్యాహ్నం మూడవుతోంది... ఊరంతా ఒకటే హోరు... అదేదో పెద్ద సందడిలా... మేళాలు, తాళాలు మార్మోగుతున్నాయి... రెండు, మూణ్ణి మిషాలకోమారు టపాసులు పేలుతున్న శబ్దాలు... ఊళ్ళో జరుగుతున్నదేంటో ఊరవతల ఉన్న సోముడికి అర్థం కావట్లేదు... దాదాపు గంటన్నరనించి ఆ శబ్దం అతన్ని నిలకడగా నిలబడనీయట్లేదు... కూర్చున్న తను లేచి, ఊరువేపు దృష్టిసారిస్తూ అటూ ఇటూ పచార్లు చేయసాగాడు...

ఊరు పొలిమేర్లలో ఉన్న 'కాటి'కి కాపరి సోముడు... ఎవ్వడో, ఏ రాజుల కాలంలోనో నిర్మించిన పాడుబడ్డ సత్రం ఒకటి ఉందక్కడ. ఆ సత్రానికి తనే స్వల్పంగా మరమ్మతులు చేసుకొని అందులో నివసిస్తున్నాడతడు. ఎండొచ్చినా, గాలొచ్చినా, వానొచ్చినా. వంకొచ్చినా అదే అతని స్థావరం... తన స్థావరం వదిలి తనెక్కడికీ వెళ్ళడు. ఊనిలోకి వెళ్ళలన్నా ఆరు పదులు దాటిన శరీరంలో శక్తి దాదాపు సన్నగిల్లింది...

వచ్చే శవాలను చితులపై పదులో బెట్టడం, అనంతర ఆ శవాలకి దహన సంస్కారాలు నిర్వహించడం అతిని విధి. శవం ద్వారా వచ్చే డబ్బులతో సంతనాడు తిన్నగా ఊళ్ళోకెళ్ళి, కావలసిన సరుకులు కొనుక్కొని, నెల పొడుగునా నిల్వ ఉండేలా తెచ్చుకుంటాడు. సత్రంలో ఒక మూలన మూడు బండరాళ్ళతో పేర్చుకొన్న పొయ్యి, అన్నం వండుకోవటానికో మట్టి కుండ, దానిపైని పాతర, మరొక మూలన నీళ్ళ కుండ, చలేసినపుడు కప్పకోవటానికో నల్లటి రగ్గు- అతిని దగ్గరున్న స్థిరాస్తులు.

సోముడికి ఈ మధ్యే చూపు మందగించింది. అది బహుశా వయస్సు పైబడుతూండటం వల్లేకావచ్చు... ఆ విషయమే ఇద్దరు పెద్ద మనుషులకి విన్నవించుకుంటే, వాళ్ళు ఊర్లో లయన్స్ క్లబ్ వారు నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్షల గురించి చెప్పగా వెళ్ళి, కంటి పరీక్ష చేయించుకొని, ఉచితంగా డాక్టర్లిచ్చిన మందూ, కళ్ళద్దాలూ తెచ్చుకున్నాడు

సోముడికి ఎలాంటి ఆశలు లేవు... సారా తాగటం కానీ, జూదమాడ్డం కానీ, చివరికి పొగతాగటం లాంటి వ్యసనాలు గానీ అస్సలు లేవు. ఊరి జనాలకి ఆశ్చర్యం కలిగించే అంశాలవే. బహుశా అతనిలో ఉన్న ఆ మంచి వ్యక్తిత్వమే అందరూ అతన్ని ఆదరించడానికి కారణమయ్యింది.

రానురాను. ఆ శబ్దం మరింత ఎక్కువ కాసాగింది...అది కళ్యాణ మహోత్సవమో, ఏ రాజకీయ నాయకుడి బ్రహ్మాండమైన ఊరేగింపో సోముడికి అంతుబట్టట్లేదు.

గుంపులు గుంపులుగా జనాలు కనిపించసాగారు.



ఆ జనాల్ని చూస్తుంటే కోలాహలం చేస్తున్నట్లు లేరు, వాళ్ళెవరో, ఆ ఉత్సవం ఏమిటో తనకింకా అవగతం కావట్లేదు. జనాలు... గుంపులు గుంపులుగా... బారులు తీరి పెద్ద సంఖ్యలో...

గంతులేయడం, ఈల వేయడం లాంటివి మచ్చుకైనా కన్పించట్లేదంటే, అది కోలాహలం కానీ, ఆనందోత్సవం కానీ కాదు. మరేం ఊరేగింపు పై ఉంటుంది?

సోముడిలో సందేహం చోటు చేసుకుంది. కాసేపటికి

ఆ సమూహం తన వేపే వస్తున్నదని అర్థమైంద తనికి.

ఇంకా సేపటికి దగ్గరగా...

మరికొంచెం సేపటికి సమీపంగా...

అప్పుడు గమనించాయతని కళ్ళు ఆ దృశ్యాన్ని!

జనాల గుంపు మధ్య ఒక ట్రాక్టరు మెల్లిగా వస్తోంది... ఆ ట్రాక్టరుపై బల్ల పరువుగా పూల దండలు...

నిండుగా ఉన్న పూలదండల మధ్య ఒక శవం!

బ్రహ్మాండమైన లాంఛనాలతో ఆ శవం తన కాటికే వస్తోంది... పొద్దు గుంకడానికింకో గంట టైముంది...

అప్పటికే శ్మశానంలోకి ప్రవేశించింది శవంతో వచ్చిన ఆ ట్రాక్టరు.

మట్టిలో కలిసిపోయే శవానికి ఎందుకింత ఆర్భాటం? ఇంత బ్రహ్మాండమైన లాంఛనాలతో శ్మశానికి వచ్చిన శవాన్ని చూడడం తనకిదే తొలిసారి.

జనంలోని కొందరు వ్యక్తులు జరగవలసిన కార్యం కోసం సమాయత్తం కాసాగారు...

మరికొందరు సోముడి దగ్గరికొచ్చి దహన సంస్కారానికై తొందర పెట్టసాగారు...

"జిల్లా రాజకీయాలు మనకెందుకయ్యా... మనూరు బాగు మనం చూస్కుంటే పోలా..."

"అదే నేనూ చెప్పా. కొండ్రెడ్డి! విన్లేదు. మరిప్పడేమైంది...?"

"జరగరాని ఘోరం జరిగిపోయింది." రెండో వ్యక్తి కొనసాగించవలసిన మాటని మూడో వ్యక్తి పూరించి చెప్పాడు.

"అసలే ఈ పాడు గడ్డ బాంబుల సంస్కృతికి పెట్టింది పేరు. ఎలక్షన్లొచ్చాయంటే వర్గ రాజకీయాలు..."

"జిల్లాలో, రాష్ట్రంలో, మొత్తంగా దేశ రాజకీయాలే సరిగా లేవ్లే. నర్రెడ్డి..."

అలా నలుగులు పెద్దలు గుమిగూడి మాట్లాడుకుంటూంటే సోముడు వింటున్నాడు. అతనికింకా పూర్తి సారాంశం అర్థం కాలేదు.

శవాన్ని ట్రాక్టరు నుంచి కిందికి దింపారు.

శవం దగ్గరికెళ్ళాడు సోముడు.

ఆసక్తిగా శవాన్ని గమనించిన సోముడు ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యాడు. వెన్వెంటనే ఆవేదన పడలేదతడు.

కాసేపటికి మనసులోనే ఆనందపడ్డాడు. మండలాధ్యక్షుడు భూపతి శవంగా మారడమే అతని ఆనందానికి కారణం.

మండల వనరుల ద్వారా వచ్చే ఆదాయంతో, ఊరిని అభివృద్ధి పరచకపోగా, అక్రమ మార్గాల ద్వారా వచ్చే సంపాదనతో సరిపెట్టుకోకుండా, వంటి నిండా విషంతో, స్వార్థంతో, జిల్లా రాజకీయాలవేపు ప్రాకి వర్గ రాజకీయాలు నడిపాడు. ఫలితం బాంబులకు బలి! అతని నీచమైన ప్రవృత్తే అతన్ని కాటేసి, కాటికి తెచ్చింది. ఔను. భూపతి దుర్మార్గుడు, రాక్షసుడు, వంచకుడు.

సోముడు ఆలోచిస్తున్నాడు.

కాదు, సోమక్క ఆలోచిస్తోంది!

అతడు, అతడు కాదు, అతడు ఆమే! తన పచ్చని సంసారంలో నిప్పులు పోసి సర్వనాశనం చేసిన భూపతి గురించి ఆలోచిస్తోందామె.

జీవితంలోని కష్టాలకీ, కన్నీళ్ళకీ, బాధలకీ, నిరాశలకీ,. నిట్టూర్పులకీ అలసిపోయి మొద్దుబారిపోయిన ఆమె మస్తిష్కం తిరిగి గతాన్ని మాటిగా తాకుతోంది.

పాతికేళ్ళ ప్రాయంలో ఊరికి ప్రెసిడెంటయ్యాడు భూపతి. నాటి నుంచి అభివృద్ధి కార్యక్రమాలంటూ కేవలం నామమాత్రపు పనులు చేపట్టి, క్రమంగా ఊరు బాగోగుల్ని ప్రక్కన బెట్టి అక్రమార్జనకై ప్రాకులాడసాగాడు. మండలస్థాయి నుంచి రాష్ట్రస్థాయి కెదగడానికి ప్రయత్నాలు సాగించాడు. అయిదేళ్ళు తిరక్కుండానే 'మండలస్థాయి నియంత'గా మారిపోయాడు. పార్టీకి సంబంధించిన జిల్లా నాయకుల రాకపోకలు ఊరిలో అతని 'ఉన్నతి'ని పెంచేశాయి... మండలంలో అతని మాటకు తిరుగు లేకుండాపోయింది... తన బంధు, మిత్ర గణంతో చాకచక్యంగా ఒక వర్గం ఏర్పాటు చేసుకున్నాడు. అతని మిత్రగణంలో సోమక్క భర్త రాజన్న ఒకడు.

తన పనో తాను చేసుకుపోయే రాజన్న రాజకీయాలంటే, అది పెద్దోళ్ళ భాగోతమనీ, తనలాంటి దళితుడికి పనికి రావని భావించేవాడు. ఉన్న రెండెకరాల పొలాన్ని సాగు చేసుకుంటూ, అంతంత మాత్రమే వచ్చే దిగుబడితో భార్య సోముక్కతో తృప్తిగా కాపురం చేసుకుపోయేవాడు.

అటువంటి రాజన్నకు రాజకీయాలపట్ల ఆసక్తి కలిగేటట్లు చేశాడు భూపతి.

ఊరిలో తనకు వ్యతిరేక వర్గం ఉండటం వల్ల తన బలాన్ని పెంపొందించుకోవటం కోసం, తనకంటూ ఒక బలమైన గ్రూపు తయారు చేసుకోవాలని వాంఛించాడు భూపతి. ఆ ప్రబలమైన వాంఛ కారణంగాలే చాలమంది నిరుద్యోగ యువకులను చేరదీసి, సమీప భవిష్యత్తులో వాళ్ళకి ఉద్యోగావకాశాలను కల్పిస్తానంటూ ఆశలు చూపాడు. అలాగే రాజన్ననూ తన మాట వినేలా, తనేది చెప్పినా చేసుకుపోయేలా చేసుకున్నాడు. రాత్రింబవళ్ళు తన భవంతిలోనే గది పేటట్లు చేసుకున్నాడు. రాజన్నతో పాటు మరికొందరికి మత్తు పానీయాల మజా మరిగించాడు. తను 'ఊ' అంటే ఏ క్షణంలోనైనా, ఏ అడ్డంకినైనా ఎదుర్కోవడానికి, రంగంలోకి దిగడానికి సిద్ధమయ్యే 'వ్యూహం' గురించి వాళ్ళకి నేర్పించాడు.

ఇల్లూ వాకిలి, పెళ్ళాం పిల్లలు, గొడ్డూగోదా, పొలం పుట్రా మాత్రమే ప్రపంచంగా బతికే ఆ 'శ్రమ' జీవులకి వాటిపట్ల అనాసక్తి, అశ్రద్ధ కలిగేలా చేశాడు భూపతి.

వ్యసనాలకి బానిసలైన వాళ్ళకి అప్పలిచ్చేవాడు. అప్పు పెరిగి పెద్దదైన వాళ్ళ జీవితాలన్నీ అతడి చేతిలో చిక్కుబడిపోయేవి. చేసిన అప్పుకి వడ్డీతో కలిపి వారి వారి ఆస్తుల్ని స్వాధీనం చేసుకోవడమే అతని అంతిమ లక్ష్యం. సరిగ్గా అదే జరిగింది రాజన్న విషయంలో కూడా!

జరిగిన తతంగమంతా సోమక్కకి ఆలస్యంగా తెలిసింది. భర్త తప్పుదారి పట్టడం, తననీ, పొలాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల సోమక్క మనస్తాపం చెందింది.

ఒకానొక రాత్రి ఆ విషయమే వెల్లడిస్తూ భర్త కాళ్ళ వేళ్ళ పడి భోరున ఏడ్చింది. అప్పుడు తెలిసింది రాజన్నకు తన అందమైన చిన్న సంసారం పాడైపోయిందని! చీకూ చింతలు లేకుండా తాము బతికిన మునుపటి రోజులు గుర్తొచ్చాయతనికి. బాధ పడ్డాడు. బుద్ధిగా బతకాలన్న ఆశ అతనిలో పునరావృతమయ్యింది.

తన దగ్గర తీసుకున్న అప్పు మొత్తం పాతిక వేలకు చేరిందనీ, అసలుకి వడ్డీతో కలిపి మొత్తం డబ్బులు చెల్లించమన్నాడు భూపతి.

అంత డబ్బు ఒక్కసారిగా తీర్చలేనన్నాడు రాజన్న. ప్రతియేటా పంట చేతికొచ్చినా తర్వాత కొంత మొత్తం చెల్లించగలనన్నాడు రాజన్న.



## విడిపోయేదెప్పుడూ

సయీఫ్ వేమా పెళ్ళి చేసుకున్నప్పుడు మేమిద్దరం ఓ ఆరు నెలలకు మించి కలసి కాపురం చేయమని పందెం కాశారు. ఆ తర్వాత సంవత్సరం అన్నాడు. ఇపుడు మాకు పిల్లకూడా పుట్టింది. ఇక మేం విడిపోయేదెప్పుడో వాళ్ళే చెప్పాలి అంటుంది అమృతాసింగ్.

అదంతా కుదరదన్నాడు భూపతి. ఆ రెండెకరాల పొలాన్ని మొత్తం బాకీలోకి రాసెయ్యమన్నాడు.

అదే తన జీవనాధారమనీ, ఆ రెండెకరాలు తప్ప తనకెలాంటి ఆస్తీ లేదని, తన పరిస్థితి అర్థం చేసుకోమని బతిమాలాడు రాజన్న.

భూపతి ఒకసారి నిర్ణయం తీసుకుంటే, ఆ నిర్ణయాన్ని తిరిగి వెనక్కి తీసుకోని మొండోడు. నిర్ణయంలో మార్పు తన ప్రతిష్టకే అవమానమని భావించే తత్వం అతడిది. అంతేకాకుండా, ఒకసారి తీసుకున్న నిర్ణయం అవతలి వాళ్ళని నిప్పే జంలో ముంచెత్తాలని, ఆ విధంగా తన ఉనికీ, ఉన్నతి గురించి ఎదుటి వాళ్ళకు తెలియాలని అతని ఉద్దేశ్యం.

అప్పు తీర్చడానికి రెండు వారాల గడువిచ్చాడు భూపతి.

రాజన్నను ఆదుకోవడానికి బంధువులు లేరు. మిత్రులున్నా, అంత పెద్ద మొత్తం తమ దగ్గర లేదన్నారు. రాజన్న నిరాశ చెందాడు, నిస్పృహకు లోనయ్యారు, ఆందోళనకు గురయ్యాడు.

భూపతిచ్చిన గడువు ముగిసింది.

పెద్దలెవ్వరూ న్యాయం చెప్పలేదు.

పంచాయతికి పూనుకోలేదు. భూపతి రాజన్న చేత బలవంతంగా అగ్రిమెంటు రాయించుకున్నాడు.

— మిగతా వచ్చే సంచికలో

శ్రీ శ్రీ శ్రీ

**మహిమగల సిద్ధ ఉంగరము ఉచితం**

మీరు చింతించుచున్నారా? ఈ రోజే మీరు మీ విచారాన్ని మర్చిపోండి. ఉంగరాన్ని ధరించుటవల్ల మీరు కోరుకున్న స్త్రీ లేదా పురుషులు మీ వశమవగలరు. వ్యాపారము నందు లాభం, కోర్టు వ్యవహారములందు జయము, పరీక్షలయందు ఉత్తీర్ణత, ఉన్నతమైన ఉద్యోగం, రోగము నుండి విముక్తి, కోరుకున్న వివాహము మరియు మీ సమస్త కోర్కెలు గ్యారంటీగా నెరవేరగలవు. వెంటనే పేరు, రాశి వ్రాస్తూ ఉంగరాన్ని ఫ్రీగా పొందండి. మరియు మీ జీవితాలను సుఖమయము చేసుకోండి.

**PRACHAND ASHRAM (T/8)**

P.O. MAIRA BARITH (GAYA)